ఎడతెరిపిలేని వాన.. ఉప్పొంగుతున్న వాగులు

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు..
- కట్లేరు, నల్లవాగు, లక్ష్మయ్య వాగుకు వరద పోటు..
- చప్టాలపై నుంచి ప్రవహిస్తున్న నీరు..
- పలు మార్గాల్లో రాకపోకలు బంద్
- పొలాల్లోకి చేరిన నీరు.. వాణిజ్య పంటలపై ప్రభావం..
- రైతుల్లో మొదలైన ఆందోళన..
- చింతలపాడులో గాలివాన బీభత్సం..
- పలు ప్రాంతాలలో ఇల్లు ధ్వంసం..
- సురక్షిత ప్రాంతాలకు బాధితుల తరలింపు..
- పరిస్థితిని సమక్షిస్తున్న అధికారులు ఎమ్మెల్యేలు..

(ఆంధ్రప్రభ ,ఎన్టీఆర్ బ్యూరో) : వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఎన్టీఆర్ జిల్లాలో రెండో రోజు భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేని వానకు వాగులు, వంకలు, చెరువులు నిండిపోయాయి. పలు చోట్ల ప్రవాహాలు ఉధృతమై చప్టాలు, రహదారులపై నుంచి నీరు పారింది. దీంతో గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో జనజీవనం స్తంభించింది. పంట పొలాల్లోకి నీరు చేరడంతో వాణిజ్య పంటలు పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు ప్రాంతాలలో ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

నున్న వద్ద రోడ్డుపై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు

ఉధృతంగా కట్లేలేరు ప్రవాహం..

గంపలగూడెం మండలంలో కట్లేరు వరద ఉధృతి పెరిగింది. వినగడప,తోటమూల గ్రామాల మధ్య తాత్కాలిక రహదారిపైకి నీరు రావడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కట్లేరుతో పాటు నల్లవాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. ఊటుకూరు-నెమలి మార్గంలో వరదనీరు రోడ్డును ముంచేయడంతో రాకపోకలు పూర్తిగా నిలిచాయి. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్లేరు పరివాహక ప్రాంతంలో ముంపు ముప్పు ఉన్న 12 కుటుంబాలకు చెందిన 38 మందిని పెద్దకొమెరలోని ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు.

చింతలపాడులో గాలివాన..

తిరువూరు నియోజకవర్గంలోని చింతలపాడులో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం నష్టం మిగిల్చింది. సుమారు 70 ఇళ్లకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గ్రామంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లు, ఇతర ఆస్తులపై సమగ్రంగా అంచనా వేసి అర్హులకు ప్రభుత్వ సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది బాధితులను రాత్రికి రాత్రే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వసతి, భోజనం, తాగునీరు సమకూర్చారు.

పొంగి ప్రవహిస్తున్న కాకర్లవాగు..

మైలవరం మండలం పర్వతాపురం సమీపంలోని కాకర్లవాగు పొంగిపొర్లుతోంది. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ భూముల్లోనూ వరదనీరు చేరింది. ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి శాంతినగర్ శివారులో బుడమేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో ప్రవాహం పెరిగింది. పట్టిసీమ నుంచి కృష్ణానదిలోకి నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, ప్రస్తుతం ప్రమాదకర పరిస్థితి లేదని అధికారులు పేర్కొన్నారు. తారకరామ ఎత్తిపోతల కాలువ నిండిపోవడంతో శాంతినగర్- కవులూరు రోడ్డుపైకి నీరు చేరింది. ఇందిరమ్మ కాలనీ వైపు కూడా ప్రవహించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

కంచికచర్లలో నిలిచిన రాకపోకలు..

కంచికచర్ల మండలంలో లక్ష్మయ్య వాగు ఉప్పొంగింది. కంచికచర్ల-చెవిటికల్లు మార్గంలో రోడ్డుపై మూడు అడుగులకు పైగా నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఏనుగగొడ్డు వాగు కూడా ఉధృతంగా మారడంతో కీసర-గండేపల్లి మార్గంలో నీరు చేరింది. చెవిటికల్లు, కనికినపాడు, గండేపల్లి ప్రాంతాల్లోని పంట భూములు నీటమునిగాయి. కంచికచర్ల పట్టణంలో మురుగునీరు రహదారులపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్టాండ్ ప్రాంతంలోనూ నీరు నిలిచింది.

శాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారో టాప్-20లో క్రీడా సాంకేతిక ఆలోచనలు

విజయవాడ, సెప్టెంబర్ 24 (ఆంధ్రప్రభ) : భారతదేశంలో పారా-క్రీడలను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో కృత్రిమ మేధ, ధరించగల పరికరాలు, సెన్సార్ సాంకేతికతలు కీలకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దృష్టిలోపం ఉన్న ఈతగాళ్లకు పూల్ గోడను సమీపిస్తున్నట్లు ముందుగానే తెలియజేయడం నుంచి.. క్రీడాకారులపై పడుతున్న అధిక శారీరక ఒత్తిడిని నిజ సమయంలో గుర్తించడం వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే ఆలోచనలు తెరపైకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఎనిమిది మంది యువ ఆవిష్కర్తలు పారా-క్రీడలు, శారీరక కార్యకలాపాల్లో ఎదురవుతున్న సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను అందించే ప్రయత్నం చేస్తున్నారు. వీరి ఆలోచనలు శాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2026 టాప్-20లో చోటు దక్కించుకున్నాయి. ఈ ఆవిష్కరణల్లో కృత్రిమ మేధ ఆధారంగా పారా-క్రీడాకారులను గుర్తించే విధానం, దృష్టిలోపం ఉన్న ఈతగాళ్లకు స్వతంత్రంగా దిశను గుర్తించడంలో సహాయపడే సాంకేతికత, పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారికి సురక్షితమైన వ్యాయామానికి తోడ్పడే పరికరాలు ఉన్నాయి. అలాగే క్రీడాకారుల శారీరక ఒత్తిడిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించే సెన్సార్ ఆధారిత వ్యవస్థలు కూడా ఉన్నాయి. ఎనిమిది ఆవిష్కర్తలు చిత్తూరు నుండి పసుపులేటి రుత్విక్, విశాఖపట్నం నుండి కొల్ల వెంకట శివ సూర్య, హైదరాబాద్ నుండి హోమాన్షికా రెడ్డి పుల్లగుర్ల, సుందర్‌గఢ్ నుండి వటాల హారిక, రితేశ్ రౌత్, చెన్నై నుండి మనోజ్ కుమార్ కాసినాథన్, జెనా ఆర్, క్రిస్విన్ విలియం

డి.చిత్తూరుకు చెందిన 21 ఏళ్ల పసుపులేటి రుత్విక్ అన్‌డర్త్ అనే వేరబుల్ సెన్సార్ వ్యవస్థను అభివృద్ధి చేశారు, ఇది ఈతగాళ్లు పూల్ గోడను సమీపించినప్పుడు నిజ-సమయ అలర్ట్‌లను అందించడానికి రూపొందించబడింది. ఈ ఆలోచన కోచ్‌ల మానవ సంకేతాలపై ఆధారపడటాన్ని తగ్గించి, శిక్షణ సమయంలో ఈతగాళ్లకు ఎక్కువ స్వాతంత్ర్యాన్ని ఇవ్వడానికి ఉద్దేశించబడింది.

కోదాడ రోడ్లో నిలిచిన వర్షపునీరు

తుఫాను ప్రభావంతో జలమయంగా మారుతున్న రోడ్డు

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 24 (ఆంధ్రప్రభ) : తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజు లుగా కురుస్తున్న వర్షాల తో జగ్గయ్య పేటలో పలు రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో పాదచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు కు గురవుతున్నారు. జగ్గయ్యపేటలోని కోదాడ రోడ్ లో నూతనంగా విస్తరణ అభివృద్ధి చేస్తున్న రోడ్డు తపోవనం స్కూల్ వద్ద వర్షపు నీరు రోడ్డుపై నిలవడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఈ రోడ్డును ఆర్‌ఎంపీ అధికారులు హైట్ లేపాల్సిన అవసరం ఉంది అని పేర్కొంటున్నారు. సరైన డిజైనింగ్ చేయలేదని ఆరోపణ చేస్తున్నారు. బాయ్స్ హైస్కూల్ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచిపోవటంతో పాదచారులకు ద్విచక్ర వాహనదారులకు తీవ్ర సౌకర్యం తరంగా మారింది. అధికారులు వెంటనే ఈ రెండు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారాన్ని చూడాలని స్థానికులు కోరుతున్నారు. పట్టణంలోని పలు వార్డులలో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా వార్డుల్లోని నివాసితులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

CHANGE OF NAME

I, **TAHARUNNISA** (Old Name) W/o ABDUL SAMAD resident of. D.NO. 8-11-45/1, Narayana swamy Street, Wynchipet, Vijayawada, N. T. R. District - 520001, A.P, India. have Changed My Name from **TAHARUNNISA** (Old Name) to **TAHERUNNISA** (New Name). Hereafter My Name is known As **TAHERUNNISA** W/o ABDUL SAMAD (New Name) for all purposes.

డాక్యుమెంట్స్ పోయినవి

నా పేరు పోచంచర్ల లక్ష్మీ నారాయణ తండ్రి పోచంచర్ల కాశి విశ్వానాథం నేను ఏన్టీఆర్ జిల్లా, విజయవాడ, కృష్ణలంక శంకరమఠం దగ్గర డోర్ నెం.41-13-35, కాపురస్తురాడునై ఉన్నాను. నాకు పలపర్తివారి వీధిలో ఉన్న ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు **2412/1956, 975/1960** ఎస్.ఆర్.ఓ విజయవాడ. ది.12-09-2026న అయోధ్యనగర్ నుండి సత్యనారాయణపురం ప్రయాణిస్తున్నాప్పుడు, నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. చుట్టు ప్రక్కల వెతికనను కనపడియుండలేదు. ఎవరికైనా దొరికినయెడల ఫోన్ నెంబర్ **95021 83924**కు లేదా పై అడ్రస్ అందజేయగలరు.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1.

కోటేషన్ ప్రకటన ఆర్.సి.నెం.హెచ్1/141847/2026,Dt: 23-09-2026.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ దసరా మహోత్సవాలు -2026 సందర్భముగా ది.11.10.2026 నుండి 20.10.2026 దేవస్థానమునకు పచ్చి శనగ పప్పు ను శనగ పిండిగా సుమారు 50,000 Kgs నుండి 70,000kgs ఆడుటకు గాను ఒక రోజుకు 5,000 Kgs శనగ పప్పు ఆడు సామర్థ్యం గల మిల్లు వారు, అదేవిధముగా ప్రస్తుతం 1)ప్రస్తుత ప్రసాదం తయారీ నందు 2) శృంగేరి పీఠం అన్నదానం 3) నూతనముగా నిర్మాణము జరుగుతున్న భవనము నందు మొదటి అంతస్తు నందు 4) 6th ఫ్లోర్ నందు ఉన్న శ్రీ అమ్మవారి మహానివేదన శాల నందు అవసరమగు గ్యాస్ పొయ్యులు మరియు రిపేర్లు చేయుటకు గాను మరియు 1) ప్రసాదముల తయారీ విభాగమునకు 2) అన్నదానమునకు 3) mess లకు 4) మహానివేదన శాలకు అవసరమైన రసవర్గములను ఆయా తయారీ కేంద్రం వద్దకు ఎగుమతి మరియు దిగుమతి చేయుటకు గాను మన పరిసర ప్రాంతంలో వున్న 50 మంది పై ఉన్న ముఠా మేస్త్రీ వారు సప్లయి చేయుటకు గాను మరియు ప్రసాదముల తయారి విభాగమునకు అవసరమైన ఇనుప మేస్ జారాలు, ఇనుప చిల్లుల జారాలు, బూందీ టై జారాలు, బూంది తీసుకు వెళ్ళుటకు చిన్న రేకులు, దోమ తెరల దోంతులు, టార్పాలిన్ పట్టాలు (పెద్దవి), పిండి కలిపే మిషన్లు, చింతపండు తీసే మిషన్, ఇనుప పలకలు పెద్దవి, ఇనుప పలకలు చిన్నవి, హెవీ ఇనుప బాండీలు, పెద్ద కాటాలు, చిన్న కాటాలు 1కేజి,2 కేజి, 5కేజి, వెదురు కర్రలు, హెవీ మిక్సీలు, యాలకులు పౌడర్ మిషన్లు లను సప్లయి చేయుటకు గాను **కోటేషన్లు స్వీకరించు తేది. 25.09.2026 నుండి 29.09.2026** లోపు 6 th ఫ్లోర్ నందు ఉన్న ప్రోవిజిన్స్ స్టోర్స్ నందు అప్పగించవలేనని తెలియజేయడమైనది.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

శ్రీ బొర్రా రాధాకృష్ణ
చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
వాహనము తనిఖీ కొరకు : 7708 227 771

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం (హైపోథికేషన్)

ఋణగ్రహీత పేరు : 1. మెస్సర్స్ లక్ష్మీ ఇ మొబిలిటీ, పార్ట్‌నర్ - 1 : పి. యశ్వంత్ రెడ్డి, తండ్రి : పి. ఉమా మహేశ్వర రెడ్డి, ఫ్లాట్ నెం.102, సంధ్య బ్లాక్, మేధ రీజాయిస్, అంబినెన్స్ ఫోర్ట్ రోడ్డు, అత్తాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ - 500072. పార్ట్‌నర్ - 2 : పి. ఉమా మహేశ్వర రెడ్డి, తండ్రి : పి. శివ శంకర్ రెడ్డి, ఫ్లాట్ నెం.102, సంధ్య బ్లాక్, మేధ రీజాయిస్, అంబినెన్స్ ఫోర్ట్ రోడ్డు, అత్తాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ - 500072.
Loan Account Nos. CC-41326313464, TL - 41326266728.

వ. నెం.	వాహనము నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్	కనీసపు ధర	ధరావత్తు
1	TS 10 UL 4173	FORCE MOTORS LTD / GOODS CARRIER / DIESEL	2022	Rs.8,40,000/-	Rs.84,000/-

వాహనము తనిఖీ చేయు ప్రదేశం: వెంకట్ స్టాక్ యార్డు, ప్రసాదంపాడు, విజయవాడ.

ఇ-వేలం తేది మరియు సమయం : 15-10-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥04-00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 14-10-2026 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) విజేత బిడ్డరు పేరుపై వాహనములు బదిలీ చేయుటకు సంబంధించి సంబంధిత అన్ని ఖర్చులు విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. తేది: 25-09-2026 నుండి తేదీ: 14-10-2026 వరకు బ్యాంకు పనివేళల యందు వాహనములు తనిఖీ చేసుకొనవచ్చును. 5) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జిఎస్‌టి & టిసిఎస్ వర్తిస్తాయి. 6) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance యొక్క వెబ్‌పోర్టల్:https://baanknet.com/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది : 24-09-2026, ప్రదేశం : విజయవాడ | సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

జిఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

శాఖ కార్యాలయం: డి.నెం. 59ఎ-13-1, 1వ అంతస్తు, నిర్మల కాన్వెంట్ రోడ్డు, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, ఎన్‌టిఆర్ సర్కిల్ దగ్గర, విజయవాడ- 520010 , కార్యాలయ ఫోన్: 0866-2466065, మెయిల్ ఐడి: vijayawada@gichf.co.in.
నమోదిత కార్యాలయం : నేషనల్ ఇన్సూరెన్స్ బిల్డింగ్, 6వ అంతస్తు, 14, జెమ్‌షెడ్‌జి టాటా రోడ్డు, చర్చిగేట్, ముంబాయి-400020.

డిమాండ్ నోటీసు
(SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) అనుసరించి)

జిఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (జిఐసిహెచ్‌ఎఫ్‌ఎల్) వారు జిఐసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈక్విటీ తనఖా సృష్టించుట ద్వారా నివాస ఆవరణల కొనుగోలుకు దిగువ రుణగ్రహీత(లు)కు హౌసింగ్ లోన్ మంజూరు చేసారు రుణం(లు) తిరిగి చెల్లించడం సక్రమంగా లేనందున, నేషనల్ హౌసింగ్ బ్యాంక్ యొక్క డైరెక్షన్‌లు మరియు మార్గదర్శకాలను అనుసరించి ఖాతా(లు) చివరికి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి కావున జిఐసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారు SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారి హక్కులను వినియోగించుకుంటూ మరియు సదరు డిమాండు నోటీసు(లు) తేదీ నుండి 60 రోజుల ముందు ప్రతిదాని ముందు పేర్కొనబడిన చెల్లించవలిసిన బాకీలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు) ను కోరడం జరిగింది.
ఇందు మూలముగా రుణగ్రహీత(లు) కు బహిరంగ తెలియజేయునది ఏమనగా ఇట్టి నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తేదీ వరకు అయ్యే ఖర్చులు & వడ్డీ సహా సదరు మొత్తం బాకీలను తిరిగి చెల్లించవలెను లేని యెడల జిఐసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారు సదరు ఆస్తి(లు) స్వాధీనతను చేపట్టుటకు న్యాయపరమైన ఏవేని లేదా అన్ని హక్కులను పునరుద్ధరించగలరు మరియు చెల్లించవలసిన బాకీ మొత్తం పై అట్టి ప్రొసీడింగ్స్ సర్దుబాటు చేయగలరు. రుణగ్రహీత (లు) ఆస్తి(లు) యొక్క యాజమాన్యంపై థార్డ్ పార్టీ ఆసక్తి సృష్టించుట లేదా బదలాయింపు నుండి కూడా నిషేధించబడినారు.

క్ర. సం.	రుణగ్రహీత & సహ రుణగ్రహీత పేరు / లోన్ ఫైల్ నెం./ శాఖ పేరు	తనఖా ఉంచిన ఆస్తి చిరునామా	పంపిన డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన మొత్తం (రూ.)
01	1) శ్రీ షహబాజ్ ఖాన్ పటాన్, 2) శ్రీ మహబూబ్ ఖాన్ పటాన్ AP 0730600000182	కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామంలో ఉన్న ఆర్.ఎస్.నెం: 91/2సి లో 631.06 చ.గ.లు లేదా 527.65 చ.మీ.ల స్థలంలో 40చ.గ.ల స్థలం అవిభాజ్య మరియు పేర్కొనబడని విస్తీర్ణంతో, అన్ని ఇతర ఈజిమెంట్ హక్కులతో మరియు కారు పార్కింగ్ 80 అడుగులు (కామన్ ఏరియా, బాల్కనీ, సెల్లార్ సహా), 821చ.అ.ల నిర్మిత ఏరియాతో ఫ్లాట్ నెం. 101, గ్రౌండ్ ఫోర్, బ్లాక్-ఎ, ఉమేష్ ఎన్‌క్లేవ్ అనే పేరు గల ఆర్‌సిసి కప్పు గ్రూప్ ఇల్లు సరిహద్దులు: తూర్పు : కారిడార్, మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై,	09-09-2026 ఎన్‌పిఎ తేది 09-08-2026	రూ. 9,24,434/- (తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) 09-09-2026 నాటికి

తనఖా ఆస్తి(బిఐఎస్) వద్ద మరియు రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల యొక్క బయటి తలుపు పై కూడా ఇట్టి నోటీసు అతికించబడినది.
తేది : 24-09-2026 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ | జిఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

CHANGE OF NAME

I, **P. SUJATHA** (Old Name) W/o. PENTELA NAGA SRINIVASA RAO, resident of. FLAT 26, VENKATESH ESTATE, 1/2 LANE, CHANDRA MOULI NAGAR GUNTUR 522007, A.P., India. Hence I have changed My Name as **PENTELA SUJATHA DEVI** (New Name) hereafter My Name is Known as **PENTELA SUJATHA DEVI** (New name)